

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

సోమవారం | 22 సెప్టెంబర్ 2025


- ప్రజలు సమస్యలు గాలికి
- దళారులు చెప్పేదే చేస్తాం

# ఉద్యోగులకంటే దళారులదే హవా...




**-నీకింతా నాకు ఎంత అన్న దోరణిలో రెవెన్యూ అధికారి**

-ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానం

-పేద ప్రజలు సర్టిఫికెట్ కోసం పడిగాలులు

## -ఆయన మాటే వేదం,,, అతను తెచ్చిందే చట్టం,,

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని రెవెన్యూ అధికారులు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యాలయంలో దళారులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా వసూళ్లు మొదలు పెట్టారు. అధికారులు మండల ప్రజల సమస్యలు గాలికి వదిలేశారు. దళారులు చెప్పిన వారీ పని తప్ప ఎవరికీ కార్యాలయం లోనికి అనుమతులు లేవు. ఉదయం అధికారులు రాక ముందే ఆ దళారి కార్యాలయం వద్ద దర్శనం ఇస్తాడు. రోజు వారీ కార్యక్రమాలు వారీ పనులు తప్ప వేరే పనులు చేసేది ఉండదు. పనులు చేయాలంటే వాట ఎంతా అంటూ బేరసారాలు జరిగిన రోజులు కూడా లేకపోలేదు. సామాన్యులు చిన్న సర్టిఫికెట్ చేయించుకోవాలంటే ఎన్నో నిబంధనలు, దళారులు చెప్తే మాత్రం అదే భూములు ఆన్లైన్ లోనికి ఎక్కించడం గంటలో జరిగి పోతున్నాయి. ఏమిటి ఈ వింత అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఈ వ్యవహారాలపై అధికార పార్టీ నాయకులు అడిగితే నన్ను అడిగే అంత సాహసం చేస్తున్నావు. నీకు ఏమి సంబంధం రెవెన్యూ విషయాలు మాకు తెలుసా నికి తెలుసా అని ఎదురు ప్రశ్న వేయడం, పనులు చేయకుండా ఇబ్బందులు పెట్టడంతో చేసేది ఏమి లేక తలబాదుకుంటూ ఇదేమి కర్మ రా బాబు అంటూ వెలుతురికి వెళ్ళిపోతున్నారు. తాము ఏర్పాటు చేసుకున్న దళారులు తప్ప , మిగిలిన సమస్యలు పట్టించుకోకుండా రెవిన్యూ గ్రామ అధికారులు తమదైన శైలిలో పనులు చేసుకుంటున్నారు. ఒక మండల రెవిన్యూ అధికారి దళారుల మాట విని పని చేయడం రాష్ట్ర చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. ప్రజల రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నియమించిన అధికారి , తమ స్వలాభం కోసం పనులను చేయడమేమిటి అని కూటమి నాయకులు విమర్శిస్తున్నారు.

**మేమే ఇక్కడికి తెచ్చుకున్నాం**

నందలూరు రెవిన్యూ కార్యాలయంలో ఆ అధికారిని మేమే తెచ్చుకున్నామని, నా ప్రాబ్లం తోనే ఇక్కడికి ట్రాన్సర్ అయ్యారని, మాకు కాక మరెవరికి పని చేస్తారంటూ నిత్యం కార్యాలయంలో మండలంలోని చాలామంది పనులు చక్కబెడుతున్న దళారి బహిరంగంగానే నాయకులకు, అధికారులకు చెబుతున్నట్లు సమాచారం. అసలు కార్యాలయానికి ఏ సంబంధం లేని వ్యక్తి నిత్యం కార్యాలయానికి వస్తూ, అధికారుల కంటే

మిగతా 2లో

## మీ కోసమే ఈ మంచి ప్రభుత్వం

-ప్రజా పంపిణీ వ్యవస్థకు సరి కొత్త రూపం

-స్మార్ట్ కార్డులను అందజేసిన చమర్తి

-అందరి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత

-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రజల కోసమే మంచి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజా పంపిణీ వ్యవస్థలో సరికొత్త ఆలోచనలతో స్మార్ట్ కార్డులను ఏర్పాటుచేసి ప్రజలకు సులువైన వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి





## సిద్ధవటంలో చమర్తి చరిష్మా..

-పాన్నోలు కొత్తపల్లె లో విందుకు హాజరైన చమర్తి

-ఇన్చార్జికి ఘన స్వాగతం పలికిన నాయకులు

-గజమాలతో సత్కరించిన గ్రామస్తులు

2లో

## తవ్వేసిన హంద్రీనీవా కాలువ

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవపట్ల పంచాయతీ కుమ్మరపల్లి దగ్గర ఉన్న హంద్రీనీవా కాలువను తవ్వేసి బ్రిడ్జిని నిర్మించుకున్న అలాగే వదిలేశారు దీంతో రైతులు ప్రయాణికులు దేవపట్ల నుంచి చిన్నమండెంకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు

మిగతా 2లో





## మీ కోసమే ఈ మంచి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం రాజంపేట పట్టణం నూనివారిపల్లి లోని చౌక దుకాణం వద్ద ప్రజలకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సంక్షేమ ప్రభుత్వ బాధ్యత అని, అందుకే ప్రతి రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చి ప్రభుత్వం ప్రజాసేవలో స్మార్ట్ గా ఆలోచిస్తుందని,ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సరైన దిశలో నడిపిస్తోందని,త్వరలో రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పీర్ మున్ని, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల కంటే దళారులదే హవా...

**(మొదటి పేజీ తరువాయి)**ముందుగానే కార్యాలయంలో తన మొదలుపెట్టి , ఇప్పటికే నందలూరు ప్రాంతంలో కొన్ని గ్రామాలలో తమ పనులు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నందలూరు మండలంలో జరిగిన అనేక భూ కబ్జాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, సదరూ దళారి అధికారులను మచ్చిక చేసుకొని పనులు చేసుకుంటున్నారని, అధికార పార్టీ నాయకులకు మాత్రం ఏ పని అడిగినా చూద్దాం చేద్దామంటూ కాలయాపన చేస్తూ ఆ దలారీ చెప్పే పనులు మాత్రం వేగంగా జరగడం చూస్తుంటే, ప్రజా సమస్యల కంటే దళారీ సమస్యలే వేగంగా పరిష్కారం అవతున్నాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## తవ్వేసిన హంద్రీనీవా కాలువ

**(మొదటి పేజీ తరువాయి)**ఇప్పటికే ఈ కాలువ తవ్వి సుమారు ఐదు సంవత్సరాలు దాటిపోయింది అయినా పట్టించుకునేవారు లేరు చిన్నమండెం వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు దారి మళ్ళీ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు చెబుతున్నారు ఈ రహదారి గుండా నిత్యం వాహనాల సంఖ్య లద్దీగా ఉంటుంది దేవపట్ల నుంచి చిన్నమండెం వెళ్లాలంటే రాయచోటికి వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు చెబుతున్నారు సంబంధిత అధికారులు గుత్తేదారుకు తెలియజేసి పనులను త్వరగా పూర్తి చేయించాలని పలు కోరుతున్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన

**- విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి స్పష్టం**

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్,టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి స్పష్టం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనల మేరకు ఆదివారం పట్టణంలోని 20వ వార్డు నందు లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేసి రాష్ట్రప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబులతో కలిసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికై ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.



అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆస్థానం రమేష్,యోగి,విజ్జి కార్తీక్,యోగేంద్ర, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.





## తెగిన రోడ్లకు మరమ్మతులు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లె పింఛ రహదారిలో చేరుకువాండ్లపల్లె వద్దతెగినరోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. కొనసాగుతున్నాయి. అయ్యవారిచెరువు కట్ట తెగి రోడ్డు తెగిపోయి రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో రోడ్డుతెగిన రోజు నుంచి ఏఈఈ కుమార్ బాబు మరమ్మతు పనులు చేయించారు. ప్రత్యేకంగా క్రెన్ సహాయంతో ఏఈఈ కుమార్ బాబు అక్కడే ఉండి పైపులను రోడ్డుతెగిన ప్రాంతంలో అమర్చారు.మండల పరిధిలోని తిమ్మసముద్రం గుండ్లపల్లె రహదారిలో వడ్లపల్లె వద్ద చిట్టేడు వంకపై దెబ్బ తిన్న కల్వర్టు మరమ్మత్తులు చేపట్టారు. వంక కల్వర్టు రోడ్డుపై ఊటచెరువు మొరవ నీరు ప్రవహించడంతో రోడ్డు దెబ్బతిని బస్సుల వంటి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డయి. అక్కడ రోడ్లు భవనాలశాఖ అధికారులు దెబ్బతిన్న రోడ్డుకు మట్టి తొలించి మరమ్మతులు చేయించారు.

# సిద్ధవటంలో చమర్తి చరిష్మా,,

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** రాజంపేట టిడిపి ఇన్చార్జిగా నియమితులైన తర్వాత చమర్తి జగన్మోహన్ రాజు చరిష్మా రోజురోజుకు పెరుగుతోంది. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆదివారం సిద్ధవటం మండలం పొన్నూలు కొత్తపల్లి గ్రామపంచాయతీలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు జగదీష్ కుమార్ రెడ్డి ఆహ్వాన మేరకు విందుకు హాజరయ్యారు. ముందుగా ఇన్చార్జి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా సిద్ధవటం మండలానికి విచ్చేస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు కు సిద్ధవటం నిత్య పూజ స్వామి ముఖ ద్వారం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారి వెంట కాన్వాయిగా కొత్తపల్లి గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాలతో పూల వర్షం లో బాణాసంచాలు పేలుస్తూ గ్రామంలోనే ఉన్న అమ్మవారి గుడి లో ఆలయ మర్యాదలతో స్వాగత పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ సింగల్ విండో అధ్యక్షులు జగదీష్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని నాయకులు కార్యకర్తలను పలకరిస్తూ ముందుకు సాగారు, ఈ సందర్భంగా టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు మాట్లాడుతూ స్థానిక నాయకులు నా దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారని మాచుపల్లి, ఖాదర్ బంగ్లా బ్రిడ్జి సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని వారు తెలిపారు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు వారు మాట్లాడుతూ మొదటిసారిగా మండలానికి విచ్చేసిన ఇన్చార్జి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికిన నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు , అద్దెపల్లె ప్రతాప్ రాజు, నాగూర్ వీరభద్రుడు, ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యులు ముద్దు కిష్టారెడ్డి , రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్, గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, సిద్ధవటం ఎంపీపీ ప్రతినిధి , చంద్ర, రాజంపేట టిడిపి నాయకుడు మనీ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ



మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సుబ్బారెడ్డి, టక్కోలి శంకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, బీసీ నాయకులు పాలకొండయ్య యాదవ్, సిద్దయ్య, రమణ యాదవ్, యువ నాయకులు, రాజగోపాల్ యాదవ్, మామిడి రమణారెడ్డి, వీరనాల రామచంద్ర, మురళి, హరి ప్రసాద్, పుత్త విజయ్ , శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అమ్మవారి శాల శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** సోమవారం నుంచి రాజంపేటలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాల శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా తెలిపారు. సోమవారం శ్రీ దీక్ష బంధన దేవి అలంకారంతో ఉత్సవాలు మొదలవుతాయని ఆయన తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన విజయదశమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో అమ్మవారు పట్టణ పురవీధుల్లో ఊరేగుతారని ఆయన తెలిపారు.

## రాజంపేటలో గురుజాడ వెంకట అప్పారావు 163వ జయంతి వేడుకలు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** మహాకవి, సంఘ సంస్కర్త స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు 163 వ జయంతి వేడుకలు రాజంపేట మండల శాఖ తెలుగు భాష సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. రాజంపేట పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో సమితి జిల్లా కార్యదర్శి కాకర్ల రాముడు, సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సంఘానికి చేసిన మేలును వివరించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని పిటిఎం రోడ్డులో విశ్వవాణి రాయలసీమ స్టేట్ కోఆర్డినేటర్ నాగేంద్రుడు ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన ఆకాష్ పర్టిలిటీ హాస్పిటల్ వడల పలని వారు ఆదివారం మధ్యాహ్నం నుండి సాయంకాలం 6 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 350 మంది వైద్య సేవలు పొందారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేశారు. హాస్పిటల్ డైరెక్టర్ జయరాణి, వైద్య బృందం రోగులను పరీక్షించి వైద్యసేవలందించారు. సంతానం పొందలేని వారికి పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేశారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

## చమర్తికి ఘన స్వాగతం పలికిన భాకరాపేట టిడిపి నాయకులు

**సిద్ధవటం మేజర్ న్యూస్:** టిడిపి రాజంపేట నియోజవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికిన భాకరాపేట తెలుగు తమ్ముళ్లు వారు మాట్లాడుతూ ఇంచార్జ్ హొదాలో మొదటిసారిగా సిద్ధవటం మండలానికి విచ్చేయుచున్న మా ప్రియతమ నాయకులు జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలకడం మాకెంతో సంతోషకరంగా ఉందని వారన్నారు అనంతరం సాలువాతో సన్మానించి పూలగుచుము అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇన్చార్జి, దశరథ రామానాయుడు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు శాదిక్ తదితరులు పాల్గొన్నారు



# పూర్వపు యాజమాన్యం తీరుతో విద్యార్థులకు తీవ్రఇబ్బందులు

- పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాం
- ఉన్నతాధికారులు సహకరించాలని విజ్ఞప్తి
- కృష్ణచైతన్య ఫార్మసీ కళాశాల యాజమాన్యం వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం,బసినికొండ పంచాయతీలోని గంగన్నగారిపల్లి వద్ద ఉన్న శ్రీకృష్ణ చైతన్య కాలేజీలో పూర్వపు యాజమాన్య సభ్యులు తీవ్ర ఆగడాలు చేస్తూ విద్యార్థులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారని ప్రస్తుత మేనేజ్మెంట్ సభ్యులైన శశివర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,లీగల్ అడ్వైజర్ కృష్ణారెడ్డిలు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కృష్ణచైతన్య కాలేజీ నందు వారి ఆగడాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2003లో వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసి 2004లో శ్రీకృష్ణ చైతన్య నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో తమతో పాటు బంధువులైన గోపాల్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి తదితరులు సభ్యులుగా ఉండేవారని,అయితే తాను ఉద్యోగ రీత్యా వివిధ ప్రదేశాలలో పనిచేస్తుండడంతో కళాశాలను వారి అధీనంలోకి తీసుకొని ఎన్నో ఆగడాలకు పాల్పడ్డారన్నారు. దీంతో బోర్డు మీటింగ్ ఏర్పాటు చేసి వారిని సొసైటీ నుంచి తొలగిస్తున్నట్లు సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అయితే 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలో రావడంతో వారు రాజకీయ నాయకుల అండదండలతో అనధికారికంగా,నిబంధనలకు విరుద్ధంగా తమను కళాశాలలోనికి రానివ్వకుండా కళాశాలను ఆక్రమించుకుని రూ. 60 కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారన్నారు. తదనంతరం కూటమి ప్రభుత్వం రాగానే తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులను,కోర్టును ఆశ్రయించి,కోర్టు తీర్పు మేరకు ప్రస్తుతం శ్యామలమ్మ,ప్రెసిడెంటుగా కృష్ణారెడ్డి లీగల్ అడ్వైజరుగా,శశివర్ధన్ రెడ్డి కరస్పాండెంటుగా,గోవర్ధన్ రెడ్డి కోశాధికారిగా కళాశాలను తమ అధీనంలోకి తీసుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో పాత మేనేజ్మెంటుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రహించి జాగ్రత్త పడాలన్నారు. అయినా గత ప్రభుత్వంలోని అధికారుల పలుకుబడితో,రాజకీయ పలుకుబడితో, డబ్బు అహంకారంతో పాత మేనేజ్మెంట్ సభ్యులు ఇప్పటికి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని,దీనికితోడు విద్యార్థుల సర్టిఫికెట్లను దొంగలించి వాటితో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. సర్టిఫికేట్స్ అవసరమైన విద్యార్థుల నుంచి ముక్కు పిండి వేలల్లో డబ్బులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారన్నారు. అదేవిధంగా దీనివల్ల కొంతమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాము ఇదివరకే సబ్ కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లమన్నారు. ఆయన సూచన మేరకు ఆర్బిటరేషనుకు దరఖాస్తు చేశామన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి పాత మేనేజ్మెంట్ ఆగడాల నుంచి విద్యార్థులకు,కాలేజీకి రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా కళాశాలలో కొత్త మేనేజ్మెంట్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని,అర్హులైన పేద విద్యార్థులకు నర్సింగ్,బి-ఫార్మసీలో ఉచిత సీట్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. చట్టబద్ధంగా కళాశాలపై తమకు సర్వహక్కులు ఉన్నాయని,మా కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.

# కళా నందీశ్వర అవార్డులు అందుకున్న నాయి బ్రాహ్మణులు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** స్వర సప్త సంగీత నృత్య సమ్మేళనం కళా నందీశ్వర అవార్డులు అందుకున్న మండల నాయి బ్రాహ్మణులు విజయవాడ శ్రీ వాగ్దేవి వాయిద్య నృత్య సంస్కరణ కార్యక్రమంలో భాగంగా సాక్సోఫోన్ 2025 పోటీలలో సుండుపల్లి మండలం లోని లింగంగుంటే నాగ మునిమ్మ ముని రాజా కుమారులు మురళీమోహన్ శ్రీనివాసులు అన్నదమ్ములు పాల్గొని అవార్డు దక్కించుకున్నారు సినీ నటుడు శుభలేఖ సుధాకర్ చేతుల మీదుగా స్వర సప్త సంగీత నృత్య సమ్మేళనం కళానందీశ్వర అవార్డు తోపాటు జ్ఞాపికలను అందుకున్నారు వీరు 2017లో కంచి కామకోటి ఆస్థాన విధ్వంసం నుండి జయేంద్ర సరస్వతి స్వామి వారి చేతులమీదుగా 2019లో శ్రీశైలంలో కళా భూషణ అవార్డు 2020లో తిరుమల తిరుపతి దేవస్థానం లోని భక్తి ఛానల్ లో 22లో విజయవాడ దూరదర్శన్ సప్తగిరి లో వాయించడం అవార్డులు తీసుకున్నారు దీంతో మండలనాయి బ్రాహ్మణులు వారిని అభినందించారు.

# సుండుపల్లి నందు జల్సా సీరతున్నబీ కార్యక్రమం విజయవంతం





**సుండుపల్లె మేజర్ న్యూస్:** ఈ రోజు సుండుపల్లె టౌన్లో జమాయత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో జల్సా సీరతున్నబీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమాయత్ ఉలేమా ఏ హింద్ దేశ ప్రధాన కార్యదర్శి ముఫ్తి మాసూమ్ సాకీబ్ సాహెబ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దైవ ప్రవక్త ముహమ్మద్ రసూలులల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం అని, వారు నడిచిన దారిలో శాంతి సన్మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ఇమాంలు, ముతవల్లిలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
22 సెప్టెంబర్ 2025

# ఘనంగా గురజాడ జయంతి వేడుకలు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** మహాకవి, సంఘసంస్కర్త స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు 163వ జయంతి వేడుకలు పట్టణంలోని జవులీబజారులోగల సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు భాషా సంరక్షణ సమితి రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సమితి జిల్లా కార్యదర్శి కాకర్ల రాముడు, సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బివి నారాయణరాజు, సమితి ప్రతినిధులు యూపీ రాయుడు, తెలుగు పండితులుమల్లెలహైమవతి, కె. శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ప్రతాప్, విద్యార్థులు సీమద, జగతి, జాగృతి తదితరులు పాల్గొని గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల రాముడు మాట్లాడుతూ సంఘసంస్కరణకు, భాషా సేవకు పాటుపడిన గురజాడ వెంకట అప్పారావు మనకందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడలలో నడవడం మన కర్తవ్యమని చెప్పారు. గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నాటి సమాజంలో బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సామాజిక సమస్యలను తన కలం ద్వారా చక్కటి రచనలతో ప్రజలకు తెలియచెప్పి సామాజిక మార్పు కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడు గురజాడఅని కొనియాడారు. రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు పుట్టుపూర్వోత్తరాలను, సామాజిక సాహిత్య సేవలను సవివరంగా వివరించారు. బివి నారాయణరాజు మాట్లాడుతూగురజాడఅప్పారావుతనజీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, సాహిత్యం ద్వారా ప్రజల హృదయాలలో ఎప్పటికీ చెరగని ముద్ర వేసి సాహితీ చరిత్రలో నిలిచిపోయారన్నారు.

# థాల్ సైనిక్ క్యాంప్‌లో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్ ప్రతిభ




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నుండి ఎన్.సి.సి 'సి' సర్టిఫికేట్ క్యాడెట్ సి.నాగేంద్రవర్మ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ డైరెక్టరేట్ తరపున న్యూఢిల్లీలోని (డీజీ ఎన్సీసీ) డైరెక్టర్ జనరల్,నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్‌లో రజత పతకం అవారును గెలుచుకున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. రజతపతకంగెలుచుకోవడంద్వారాసంస్థకు గర్వకారణ మన్నారు. ఫైరింగ్‌ఈవెంట్‌లో తన ప్రతిభను ప్రదర్శించాడని నాన్-మ్యాన్సర్ టగ్ ఆఫ్ వార్ పోటీలో రజత పతకాన్ని సాధించడం ద్వారా అద్భుతమైన ఘనతనుసాధించాడనిఆయనఅన్నారు. అత్యుత్తమ ప్రద ర్శన అంకితభావానికి గుర్తింపుగా,డైరెక్టర్ జనరల్, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (డీజీ ఎన్సీసీ) లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్ పాల్ సింగ్ ద్వారా ప్రశంసాపత్రంకూడాఅందుకున్నాడనిఆయన అన్నా రు. ప్రతిభ కన బొంరి చినక్యాడెట్‌సి.నాగేంద్రవర్మనుయూనివర్సిటీ ఫౌండర్ చాన్సులర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో - చాన్సులర్ ద్వారకనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఎన్.సీ.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్35 ఆంధ్రబె టాలియన్‌చిత్తూర్‌కమాండింగ్ ఆఫీసర్‌లెఫ్టనెంట్‌కల్నల్ మోనిష్.ఎన్.వి అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పై లోకనాథన్ తిరుపతిగ్రూప్‌కమాండింగ్‌ఆఫీసర్‌కల్నల్‌సత్యేంద్రదయా అభినందించారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో విద్యుత్ రంగంపై గౌరవ వక్త ఉపన్యాసం






**రాజంపేట,మేజర్ న్యూస్:** అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యుత్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20, 2025న నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసం ఒక రోజు గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. "విద్యుత్ పరిశ్రమలో కొత్త తరం సాంకేతికాలు మరియు ప్రధాన మార్పుల ధోరణులు" అనే అంశంపై ఈ ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ వక్తగా చెన్నై జెనరల్ ఎలక్ట్రిక్ సంస్థలో లీడ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న శ్రీ శివ నాయక్ జారపాల హాజరై, విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. విద్యుత్ పరిశ్రమలో జరుగుతున్న ఆధునిక పరిణామాలు, పవర్ సిస్టమ్‌లో డిజిటలైజేషన్, మిషన్-క్రిటికల్ టెక్నాలజీల ప్రాధాన్యతపై ఆయన విశదంగా వివరించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి డా. పి. బాల చెన్నయ్య అధ్యక్షత వహించగా, కోఆర్డినేటర్‌గా డా. ఎస్. సురేష్ బాధ్యతలు నిర్వర్తించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతిడా. ఈ.సాయిబాబా రెడ్డి , రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ డా. ఎస్.ఎమ్.వి. నారాయణ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యా ర్థులు ఈ ఉపన్యాసాన్ని ఆసక్తిగా విని, పరిశ్రమలో భవిష్యత్తు అవకాశాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# వైకాపా రైతు విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీగా తట్టి నాగరాజు రెడ్డి

– శుభాకాంక్షలు తెలిపిన ఆపార్టీ నాయకులు,ప్రముఖులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి రైతు విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,తట్టివారిపల్లికి చెందిన ఎంపిటీసీ తట్టి నాగరాజు రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకుఆదివారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నాగరాజు రెడ్డి మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనకు రాష్ట్రస్థాయి పదవి కేటాయించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్ల మెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మదనపల్లి నియోజకవర్గ వైకాపాపార్టీసమన్వయకర్త నిస్సార్ అహ్మదుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

# నకిలీ మందుల పై రైతులకు అవగాహన



**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :**

పెద్దమండ్యం మండలంలోని మల్లికార్జున ట్రేడర్స్‌వారిఆధ్వర్యంలోరైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పురుగు మందుల కంపెనీ అయిన యుపి ఎల్ కంపెనికి చెందిన అనొరక ప్రొడక్ట్‌ని కొత్తగా మోర్కెట్ లోకి తెచ్చింది. ప్రస్తుతం రైతులు సాగుచేసే పంటలు అధిక దిగుబడి కోసం ఉపయోగించే పురుగు మందులు మరియు తెగుళ్ళ మందులు వాటి వాడకం గురించి రైతులకు వివరించారు. అదే విధంగా ఈ కాలంలో పంటలకు సోకే తెగుళ్లు వాటి నివారణకు ఉపయోగించే మందుల రైతు లకు అవగాహనా కల్పించారు. అదే విధంగా ప్రస్తుతం మార్కెట్‌లో అందు బాటులో ఉన్న నకిలీ మందులు పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యుపిల్ కంపెనీ తీర్రీటరీ మేనేజర్‌విష్ణువర్ధన్ రెడ్డి, యూపీల్ ఎంప్లాయ్ హరి బాబు, మల్లికార్జున ట్రేడర్స్ అధినేత, మల్లికా ర్జున,రైతులు గడ్డం ఓబులేసు యాదవ్, తులసి శంకర్ నాయుడు,భాస్కర్, శివప్ప నాయుడు రైతులు పాల్గొన్నారు.

# ఏఎంసీ వైస్ చైర్మన్ పదవికి రామిశెట్టి ఆంజనేయులు వన్నెతెస్తారు

– తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కితాబు

– తొగటవీర క్షత్రియులతో కలిసి ఘనసన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మనుగా నీరుగట్టువారిపల్లెకి చెందిన రామిశెట్టి ఆంజనేయులు ఎంపికైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతొగటవీర క్షత్రియులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆదివారం నీరుగట్టువారిపల్లెలోని చినబాబు నివాసగృహంలో ఆంజనేయులును పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడు తూ గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసంఆంజనేయులుఅహర్నిషలు కృషి శ్రమించారన్నారు .కౌన్సిలరుగా టిడిపి సీనియర్ నాయకులుగాప్రజలకువిశేషమైన సేవలందించారనికొనియాడారు. భవి ష్యత్తులో రాజకీయంగాఇంకా ఉన్నత పదవు లుఅలంకరించాలని ఆకాక్షించారు. గుండ్ల పల్లియోగేశ్వర్ బాబు (పెదబాబు), రామిశెట్టి రత్నమయ్య, ఆర్.రమేష్,జి.రమేష్,సత్యం, ఆర్ వి.రెడ్డప్ప, గుండ్లపల్లిప్రభాకర్, మంజు, ప్రసాద్, నాగరాజు, నరసింహులు,శంకర పాల్గొన్నారు.

# వెలుగులో మూర్ఛవ్యాధి శిబిరానికి విశేష స్పందన

– సంస్థ కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆదివారం మూర్ఛ వ్యాధి వైద్య శిబిరం దిగ్విజయంగా నిర్వహిం చారు. విజయవాడ జీబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండీ,డీఎం (న్యూరో) వెలుగు సంస్థకు వారి సిబ్బందితో విచ్చేసి అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి 2 నెలకు ఒకసారి 3వ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహించ బడుతుందన్నారు. అందులో భాగంగానే డాక్టర్ మూర్ఛవ్యాధిగ్రస్తులకు పరీక్షలునిర్వహించివారికీ సరిపడా మందులను అందజేశారు. ఈ మెడికల్ క్యాంపుకు మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతవాసులు 30 మంది హాజరై మందులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోవెలుగు కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,సి.జగదీశ్ రాయదుర్గం,కొండా రెడ్డి పులివెందుల, నరిసిరెడ్డి కదిరి తదితరులు మదనపల్లె పట్టణ,పరిసర ప్రాంత మూర్ఛవ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులు,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,ఏఎన్ఎం గీత హాజరయ్యారు.



# విశ్వం డిగ్రీ కళాశాలలో మెషిన్ లెర్నింగ్ వర్క్‌షాప్




**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం డిగ్రీ కళాశాల కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం "మెషిన్ లెర్నింగ్ - ఇటీవలి ట్రెండ్స్" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులకు మెషిన్ లెర్నింగ్ రంగంలో తాజా పరిణామాలు, ఆచరణాత్మక జ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ నేటి డేటా ఆధారిత ప్రపంచంలో మెషిన్ లెర్నింగ్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు తమ కెరీర్ అవకాశాలను పెంచుకోవడానికి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అనంతరం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకట నాగేంద్ర మాట్లాడుతూ పర్యవేక్షిత, పర్యవేక్షణ లేని అభ్యాసం,న్యూరల్ నెట్‌వర్క్‌లు, డీప్ లెర్నింగ్ అప్లికేషన్లు,వాస్తవ ప్రపంచ కేస్ స్టడీలను ఆయన వివరించారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థికం,వ్యవసాయం,విద్య రంగాలలో మెషిన్ లెర్నింగ్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. విద్యార్థులు,అధ్యాపకులతో సహా 300 మందికి పైగా పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో ఇంటరాక్టివ్ చర్చలు,ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అభివృద్ధి చెందుతున్న మెషిన్ లెర్నింగ్ సాధనాలను ఆచరణాత్మకంగా అనుభవించే అవకాశం పాల్గొనేవారికి లభించింది. ఈ కార్యక్రమంలో డి.రెడ్డప్ప (కన్వీనర్),ఎం.అరుణా దేవి (హెచ్.ఓ.డి),ఎం.శివ ప్రసాద్ (ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్)తో పాటు అధ్యాపక సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# భద్రకాళి ఆలయంలో చండీయాగం

## అమావాస్య ప్రత్యేక పూజలు



**చిట్వేలి,మేజర్ న్యూస్ :** అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం, తెల్ల వారుజామున నుండి పాత చిట్వేలి లో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు కుంకుమ భిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకారంలో ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. మధ్యాహ్నం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని ఆలయంలో ఏర్పాటు చేశారు. సాయంత్రం రాహుకాలం తర్వాత 6 గంటల నుండి చండీ యాగం నిర్వహించారు. వందలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో మహిళలు యాగంలో పాల్గొన్నారు. చండీయాగం అనంతరం భద్రకాళి అమ్మవారికి అభిషేకం ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. మహా మంగళహారతి తీర్థప్రసాదాలవినియోగాన్నినిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.



# ఈనెల 23 నుండి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

## - జయప్రదం చేయాలని ఆలయ కమిటీ పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లెలో వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్యదైవం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో ఈనెల 23వ తేదీ అనగా మంగళవారం నుండి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. అదేవిధంగా ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలతోపాటు శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి 29వ వార్షికోత్సవక వేడుకలను బ్రహ్మాండంగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. 10 రోజుల పాటు అమ్మవారు పలు అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. పసుపు, కుంకుమ, కనక దుర్గ,వెండి కవచం,అన్నపూర్ణేశ్వరి,శాకాంబరి, సరస్వతి,మహిషా సురమర్థిని, ధనలక్ష్మీ, రాజరాజేశ్వరి దేవి అలంకారాలు ఉంటాయన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శ్రీ లలిత సహస్రనామ బృందంచే పారాయణం నిర్వహించబడునన్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ప్రతిరోజు ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకము, తీర్థప్రసాద వినియోగము,సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,మహా మంగళహారతులు, తీర్థ ప్రసాదముల వినియోగం జరుగుతుందని వివరించారు. కావున దసరా నవరాత్రి వేడుకల్లో పురప్రజలు,భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ మహాతల్లి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. దసరా ఉత్సవాలలో ఉభయదారులుగా పాల్గొనదలిచేవారు 9550699492 అనే మొబైల్ నెంబరును సంప్రదించాలన్నారు.



# రైతాంగానికి జీవనాడి పెద్దేరు ప్రాజెక్ట్..

## చైర్మన్ కొటాల శివకుమార్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రైతాంగానికి జీవనాడిగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్ట్ గత వర్షాలకు నిండి మొరవ పోయింది. ఈ సందర్భంగా ఆదివారం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు చైర్మన్ కొటాల శివకుమార్ ఆధ్వర్యంలో ఆయకట్టు సంఘ సభ్యులు, టిడిపి, కూటమి నాయకులు, ఆయకట్టు రైతుల సమ్మేళనం తో ఘనంగా జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం చైర్మన్ తో పాటు తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ఇరిగేషన్ అధికారులు సతీష్, పెద్దేరు ప్రాజెక్ట్ సాగునీటికి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెద్దేరు ప్రాజెక్ట్ చైర్మన్గా జలహారతి ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతమని ఇందుకు సహకరించిన తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నిమ్మల రామానాయుడు, రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, టిడిపి, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరందరి సహకారంతో పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతుల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటు టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయ కట్టు రైతులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే ముస్లింలకు శ్రీరామరక్ష

## భారతదేశంలో ముస్లింలు దళితులకు రుణపడి ఉంటారు - వైసిపి ఎస్.సి సెల్ సమావేశంలో నిస్సార్ అహమ్మద్ వ్యాఖ్యలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రపంచంలోని అన్నిదేశాల కంటే భారత దేశంలోని ముస్లింలు సంతోషంగా జీవిస్తున్నారని అందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యంగమే కారణమని ఆయన ప్రతిరూపం ప్రతి దళితుడిలో చూసుకుంటున్నామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. రాజంపేట ఎమ్మెల్యే,అన్నమయ్య జిల్లా వైసిపి అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆద్వర్యంలో రాజంపేటలో నిర్వహించిన వైసిపి ఎస్.సీ సెల్ సమావేశంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి దళితుడిలో అంబేద్కర్ చూసుకుని ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారని,ఇందుకు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యంగమే కారణమన్నారు. ప్రపంచంలో ఇండోనేషియా తరువాత భారతదేశంలో అధిక ముస్లిం జనాభా ఉందని,ప్రపంచంలో ఎన్నో ముస్లిం దేశాలు వున్నా అక్కడ లేని సుఖసంతోషాలతో ముస్లింలు ఇక్కడ జీవిస్తున్నారన్నారు. భారతదేశంలో ముస్లింలకు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం శ్రీరామ రక్ష లాంటిదని కొనియాడారు. భౌతికంగా అంబేద్కర్ మన మధ్య లేకపోయినా ప్రతి దళితుడిలో అంబేద్కర్ చూసుకుంటున్నామని అన్నారు. ముస్లిం,దళితుల మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. అంబేద్కర్ ఇచ్చిన స్పూర్తి,రక్షణ ముస్లింలు ఎప్పుడూ మరచిపోరని,ప్రతి దళితుడిలో అంబేద్కర్ నిండి ఉన్నారన్నారు. దళితులు,ముస్లింలకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. దళితుల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత నివ్వడం అందరికి తెలిసినదేనని వివరించారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవలసి భాద్యత అందరిపైన వుందని,జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి,సంక్షేమం ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. జగన్మోహన్‌రెడ్డిసిఎం అయితే అంబేద్కర్‌ఆశయాలుసజీవంగావుంటాయని వివరించారు. నిస్సార్ అహమ్మద్ ప్రసంగానికి సభకు హాజరైనప్రజాప్రతినిధులు,దళిత నాయకులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు మంత్రముగ్ధులయ్యారు.



సూర్య
www.suryaa.com

సోమవారం
22 సెప్టెంబర్ 2025

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లుకు గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని మైసూరు వారి పల్లి పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై శనివారం రాత్రి తిరుపతి వైపు నుంచి వస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న మినీ బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడగా స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒక డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. పూర్తి వివరాలు తెలియాలని అన్నారు. వారిని కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి ఆసుపత్రికి తరలించారు.మైసూరవారిపల్లి నుంచి ప్రధాన రహదారిలో రాకపోకలు ఎక్కువ అయినందువలన తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్కడనుండి ప్రమాదాలకు నిలవై ఉన్న రహదారిలో ఉన్నతాధికారులు చొరవ చూపి ట్రాఫిక్ అధికారులను నియమించాలని స్థానికులు తెలియజేస్తున్నారు. హుటాహుటిన చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**నందలూరు మేజర్‌న్యూస్:** స్మాషర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో మండల స్థాయి షటిల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 30 తేదీన నిర్వహించడం జరుగుతుంది. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చు. క్రీడాకారులు ఏవైనాపాల్గొన్నదలచిన28వతేదీలోపల తమ పేర్లను నమోదు చేసుకోవలెను.. ఎంట్రీ ఫీజు 300 రూపాయలు మాత్రమే. మొదటి బహుమతి రూపాయలు 2000/-రెండవ బహుమతి రూపాయలు 1500గా ఆర్గనైజర్ లు తెలిపారు.

## నది పరివాహక ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

డిప్యూటీ ఎంపీడీవో సునీల్

**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందలూరు మండల డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ మరియు రెవెన్యూ శాఖ వారు గత కొంత కాలంగా కురిసిన వర్షాలకు పింఛ డ్యాం గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసిన సందర్భంగా చెయ్యరు నది లో భారీగా నీరు చేరి ప్రవహిస్తుంది. మండలం లోని పాటూరు నుండి పొత్తపి వరకు ఉన్న నది పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరడం జరిగింది. చెయ్యరు నది అనుకొని ఉన్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేయడం జరిగని సునీల్ కుమార్ తెలిపారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అక్రమాలకు సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు వేటుతప్పదు

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిరుపేదల కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన బికే పల్లి కాలనీలో గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో వందలాది ఇంటి స్థలాలను ఆ పార్టీ నేతలు కబ్జాలు చేశారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు.ఆదివారం రెండో వార్డు పరిధిలో బికే పల్లి కాలనీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు.2009-14 ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని,గత ఐదేళ్ల వైసిపి పాలనలో వైసిపి నేతలు పెద్ద ఎత్తున ఇళ్ల కబ్జాలకు పాల్పడ్డారని,వారికి సచివాలయ ఉద్యోగులు,రెవెన్యూ సిబ్బంది,ట్రాన్స్ కొ అధికారులుసహకరించడంతోపెద్దఎత్తునఅవినీతి జరిగినట్లు గుర్తించారు.అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరించడంతోనేపెద్దఎత్తున అవినీతి జరిగిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.నీతులు చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు గత ఐదేళ్లు పేదల ఇంటి స్థలాలను కబ్జా చేసి పేదల కడుపు కొడుతున్నారనిఆవేదనవ్యక్తంచేశారు.ఒక్క మదనపల్లిలోనే1000కిపైగాఇంటిస్థలాలు కబ్జాకు గురైనట్లు స్థానికులు చెబుతు న్నారని,అంత పెద్ద ఎత్తున అవినీతికిపాల్పడ్డఅధికారులు వీఆర్వో ప్రవీణ్, సచివాలయఅడ్మిన్‌అశోక్‌నాయక్ ,ట్రాన్స్ కొ లైన్మెన్ అశోక్ కుమార్లను సస్పెండ్ చేయమని సంబంధిత అధికారులకు సూచిం చారు.త్వరలో పేదలఇళ్లు కబ్జాలకుగురైనవాటిపై విచారణ చేపట్టి లబ్ధిదారులకు ఇంటి స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో డి.ఈ గంగాధర్, రెండో వార్డు ఇన్చార్జ్ రఘుపతి నాయుడు,మార్కెట్ కమిటీడైరెక్టర్‌డాన్స్ రెడ్డెప్ప, యర్రబల్లివెంకట రమణారెడ్డి ,గంగారపు రామ్మూర్తి నాయుడు,రాటకొండశ్రీనివాసులునాయు డు, రెడ్డి రాయల్,సాయికిరణ్,రాజేష్,బాలమాలి శేఖర్, ప్రవీణ్,లాల్‌బాషా,శ్రీనివాసులు, మహబూబ్ బాషా పెద్దఎత్తునతెలుగుదేశంకార్యకర్తలు పాల్గొన్నారు



## మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించండి

– ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామక్రిష్ణా రెడ్డి

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ రైతులు అనుభవించిన బాధలు మార్కెట్లో మామిడి ధరలు కూలిపోవడం తెల్సిందే. వరదల కారణంగా, ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు 2025 సంవత్సరంలో మామిడి పంటను భారీగా నష్టపోయారు. ఆంధ్రప్రదేశ్ 40 లక్షల ఎకరాలలో అత్యధికంగా తోటమామిడి సాగు జరుగుతుంది.కానీ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదు.మామిడి రైతులు ధరలు తగ్గిపోవడం వలన నష్టపోయారు, ఇంకా ఖర్చుపెట్టిన పురుగుమందులు,కలుపు తీయడం, నీరు మరియు వ్యవసాయ ఖర్చులు కానీ పూడ్చుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితుల వల్లే మామిడి రైతుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆంధ్రప్రదేశ్ మామిడి రైతులు ఈ సంవత్సరం యథావిధిగా ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు.మామిడి రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ, అమ్మకాలు తక్కువ, ధరలు లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కావున మామిడి రైతులకు సహాయం అందించాలని కోరుతున్నారు. డిమాండ్లు:మామిడి రైతులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించాలి.మామిడి చెట్లు కూలిపోవడం వలన నష్టపోయిన రైతులను గుర్తించి తగిన సాయం చేయాలి. మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలి.రవాణా సదుపాయాలు, నిల్వ గిడ్డంగులు ఏర్పాటు చేయాలి.జూన్ 15 నాటికి ప్రత్యేక మామిడి రైతుల రుణమాఫీ పథకం ప్రకటించాలని (ప్రభుత్వం) డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మామిడి రైతుల సమస్యలపై కేంద్రం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కోరుతున్నారు.రవాణా సమస్యలు, ఎగుమతి సదుపాయాలు కల్పించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.మామిడి రైతుల పంట నష్టాలను



పరిగణలోకి తీసుకుని భరోసా నిధులు కేటాయించి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి.అంతేకాక మామిడి రైతులకు భవిష్యత్‌లో పంటల ఉత్పత్తి, సాగు, దిగుబడిని భద్రపరచడం, నిల్వకై ప్రభుత్వ చల్లని గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు.

## మెడికల్ కళాశాలను ప్రైవేటి కరణను రద్దు చేయాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో నిర్మింపచేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాదరాజు గంగాధర్ తెలిపారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ త్రివేణి కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏఐటియుసిజిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ తోపాటు వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగోలమని హాజరై మాట్లాడుతూ ప్రభుత్వమే కళాశాలల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను ప్రైవేటుకు ధారాదత్తం చేయడం తగదన్నారు. దాదాపు మూడు స్లాబుల వరకు పూర్తయిన భవనాలను అర్ధాంతరంగా నిలిపివేసి, నిర్మాణ సామగ్రిని తరలించడం ఘోరం అని కరోనా విపత్తు సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులు ఎంత గొప్పగా సేవలందించాయో దేశం అంతా చూసిందన్నారు. ప్రైవేటుకు వైద్య కళాశాలలను అప్పగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.




మెడికల్ కళాశాల పూర్తయితే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సమీప ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణాన్ని, నిర్వహణను ప్రభుత్వం ఆధ్వర్యంలోనే చేపట్టాలని కోరారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా వైద్య కళాశాలల్లో సీట్లు పెంచేందుకు జాతీయ వైద్య మండలిపై ఒత్తిడి తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును పరిరక్షించడంలో ప్రభుత్వ జవాబుదారీతనంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ చర్యను ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. చికాగో వీరులు అందించిన స్ఫూర్తిని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ఒక్క కార్మికులపైనే కాదు...యావత్ ప్రజలపైనా వుందన్నారు . కార్మిక వ్యతిరేకవిధానాలపైఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ త్రివేణి కార్మిక సంఘం కార్యదర్శి వెంకటరమణ భవన నిర్మాణ కార్మిక సంఘంనాయకులు వీ మల్లికార్జున పాండురంగయ్య నరసింహులు కృష్ణయ్య భాస్కర్ హరి శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

# 8 గంటల పని దినం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి




## సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ అన్నారు. ఆదివారం నాడు రాయచోటి స్థానిక పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కమిటీ సమావేశం సిపిఐఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అధ్యక్షతన జరిగింది. అంతకు ముందు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ స్థానిక బస్టాండ్ సర్కిల్లో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలనిఆయనడిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్లవివక్షచూపడంతగదన్నారు. గతంలో కార్మికులు కర్షికులు పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి ఉంటే తక్షణమే పని గంటలో పెంచే ఆలోచనను విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో 8 గంటల పని గంటల పని దినాల కోసం కార్మికులు ప్రాణ త్యాగాలతో కూడిన పోరాటం చేసిసాధించుకున్నారన్నారు. 8గంటలపనిదినాలు కోసం కార్మికులు పోరాటాలకుసిద్ధంగాఉండాలనిఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య రమణవెంకటేష్‌రఘునాథ నాయుడు మహిళా సంఘం నాయకు రాలు ఎం సుజాత ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి తుమ్మల లవకుమార్ పెద్దన్న పాల్గొన్నారు

# భక్తులతో కిటికీటలాడిన నల్ల గంగమ్మ ఆలయం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఇదే నా సంపద సృష్టి అంటే బాబు

### జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం - ప్రైవేటు వ్యక్తులు ఇస్తున్నారంటే ఎన్ని వేల కోట్లు చేతులు మారాయి

### కారు చౌకగా మెడికల్ కాలేజీలు భూమి ఆమ్మకం - వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్యం, మన విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు పెంచేలా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం నాడు బీసీ నాయకులకు కలిసి మీడియాతో మాట్లాడుతూ వైస్సార్సీపీ మెడికల్ కాలేజ్ ల గురించి పీపీపీ మోడల్ ను వ్యతిరేకిస్తున్న దన్నారు. జగనన్న ప్రభుత్వంలో 17 కాలేజ్ లకు కేంద్రనుంచి అనుమతి తీసుకొందన్నారు. దానిలో 5 మెడికల్ కాలేజ్ లు స్టార్ట్ చేశారు. రెండు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యి ఉన్నాయి. రెండు సంవత్సరాల నుండి క్లాసులు జరుగుతున్న గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు విజయనగరం, ఏలూరు, రాజమండ్రి, మచిలీపట్నం, నంద్యాల అన్నారు. ఈ కాలేజీలలో క్లాసులు జరుగుతున్నాయన్నారు. ప్రతి కాలేజ్ కి 150 సీట్ ల చొప్పున 750 సీట్ లు మన ఏపీ కి వచ్చాయన్నారు. 750 సీట్ లు ప్రైవేట్ కు అమ్ముతున్నారు. అంతే కాకుండా ఎకరా భూమి లీజుకు 100 రూపాయలు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. 12 మెడికల్ కాలేజ్ లలో సీట్లు గవర్నమెంట్ ప్రాతిపదిక మీద కేటాయించినట్లైతే ప్రతీ ఒక్క కాలేజ్ లో 150 సీట్లకు 18 సీట్ లు సెంటర్ రిజర్వేషన్ కి ఇచ్చి 132 సీట్లలో 66 సీట్ లు మెరిట్ విద్యార్థులకు ఇవ్వలన్నారు. 150 సీట్లలో 44 బీసీ విద్యార్థులకు రావలసిన అలాగే ఎస్సీ విద్యార్థులకు 22 ఇవ్వాలి. సీట్లు. ఈ విధంగా మెరిట్ 33 సీట్లు ఇవ్వాలి అలా కాకుంటే , బీసీ ఎస్సీ ఎస్టీ




విద్యార్థులు నష్టపోతారు. కానీ అదే పర్యవేటికరణ చేస్తే పేద విద్యార్థులు నష్టపోతా రన్నారు. 6,000 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అన్ని గవర్నమెంట్ కాలేజిలు పూర్తి అవుతాయన్నారు. ఆ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా ప్రైవేట్ కి ఇచ్చేస్తుందంటే పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్టే అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజ్. కడప జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శివరాం యాదవ్.లు కలిసి కుటమీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# శునకాల బారి నుండి రక్షించండి



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలోనూ ప్రజలు శునకాలనుండి రక్షణ కోరుకుంటున్నారు. ప్రతి ప్రాంతంలోనుకుక్కలు ఎక్కువ అవడంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ తరుణంలో ముఖ్యంగా గొర్రెల కాపరులకు ఇది ఒక సవాల్‌గా మారింది. జీవితాన్నిపణంగా పెట్టి జీవితమే గొర్రెల పెంపకమని, గొర్రెలతోనే జీవితం అనుకున్న గొర్రెల కాపరులకు శునకాల బాధ శాపంలా మారి, ఆదాయానికి అడ్డుకట్టగా నిలిచింది. శునకాలతో యుద్ధం చేయలేక ఎంతోమంది గొర్రెల కాపరులు నిరాశపరులై చేసిన కష్టాన్ని వదులుకొని మా జీవితం ఇంతే అని నిరాశతో జీవనం సాగిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలోకూడా బాధతో చిన్నపిల్లల సైతం కాపాడుకోలేని పరిస్థితిలో తల్లిదండ్రులు ఉన్నారని వాపోతున్నారు. చిన్న దూడల సైతం లెక్క చేయలేదని పశువులను మేపడం కూడా కష్టంగా మారిందని పశువుల కాపరులు వాపోతున్నారు. రోడ్లపై ద్విచక్ర వాహనంలో పోయే చోదకులను కూడా లెక్కచేయనితరుణం లో ఎంతో మంది ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరుచుకున్న సంఘటనలు కూడా ఇందులో ఉన్నాయి. మండలంలో సంబంధిత అధికారులు, చూసి చూడనట్టుగా, వ్యవహరిస్తున్నారు అంటూ గ్రామాలలో ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి శునకాల బాధనుండి కాపాడతారని మండలంలోని ప్రజలు గంపెడు ఆశతో ఉన్నారు. శునకాల బాధ తీరుతుందా లేదా అని వేచి చూడాలి మరి.

# పనిగంటలు సమయాన్ని నిరోధించాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మా నిరసనలు ధ్వనించకుండా మీరు మా గొంతులు నులిమేస్తున్నారు. కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకు మించిన శక్తిగా మారి మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుందని చికాగో ఉద్యమ నేత ఆగస్ట్ స్పైస్ తనను ఉరి తీయబోయే ముందు అన్నారు. వారి పోరాటం ప్రాణత్యాగమే ప్రపంచానికి 8గంటల పని సాధించిపెట్టి దాదాపు 139 సంవత్సరాలు అయింది. ఆ పోరాట స్ఫూర్తికి కార్మికుల హక్కులకు నేడు దేశంలో రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి తలెత్తింది. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. మేమేం తక్కువ కాదన్నట్టుగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 13గంటల పని విధానం అమలుకుబిల్లుఆమోదించింది. మహిళలకు వెసులుబాటుగా వున్న నిబంధనలను రద్దుచేసి రాత్రి షిఫ్టుల్లో పనిచేసేందుకు సమ్మతించింది. వారానికి 70 గంటలు పనిచేయాలన్న ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి కార్పొరేట్ల పలుకులు స్వార్థానికి కార్మిక హక్కులకు మరణశాసనం రాస్తున్నాయి. ఇవాళ్టి కార్మికుల దుస్థితిని పాలకుల నిరంకుశ పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరావృతం కానున్నాయా అంటే అవుననే సమాధానం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రుజువైంది. ప్రస్తుతం అమల్లో వున్న 8గంటల పని విధానాన్ని 13 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీల చట్టం 1948ని రాష్ట్రానికి వర్తించేలా సవరణలు చేసే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పనిలోపనిగా రాత్రి షిఫ్టుల్లో మహిళలతోనూ పని చేయించుకునేందుకు వీలుగా చట్టంలో సవరణలు చేసేశారు. చట్టంలోని 54వ సెక్షన్ ప్రకారం కార్మికుడు పది గంటలకు మించి పని చేయరాదని పేర్కొంటూనే%ా% ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ అనుమతితో 13 గంటల వరకూ పనిచేయించుకునేందుకు అనుమతించారు. అంటే 13 గంటల పనికి లైసెన్స్ ఇచ్చేశారు. ఉదయం 6 గంటలకు ముందు రాత్రి 7 గంటల తర్వాత ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళా కార్మికుల సమ్మతితో పనిచేయించుకోవచ్చని సెక్షన్ 66లోని సబ్‌సెక్షన్ లో మార్పులు చేశారు. దీంతో పోరాడి సాధించుకున్న8గంటలపనివిధానానికితిలోదకాలిచ్చి నట్లయింది. ఇన్‌స్పెక్టర్ అనుమతి అనే చట్టబద్ధతతో కార్మికుల శారీరక మానసిక ఆరోగ్యం ప్రమాదంలోకి నెట్టబడుతోంది. అలాగే రాత్రి షిఫ్టుల్లో మహిళలతో పనిచేయించేందుకు సమ్మతి అనే పదంతో చట్టబద్దత పొందినప్పటికీ సామాజిక వాస్తవాలు వేరుగా వున్నాయి. పేద అట్టడుగు




వర్గాల మహిళలు అభద్రతా భావంతో తమ సమ్మతి తెలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పనిగంటల కాల పరిమితి పెరిగితే ఆ మేరకు కార్మికవర్గం తమ సాంఘిక జీవితాన్ని కుటుంబ జీవితాన్ని కోల్పోతుందని అన్నారు. కారల్‌మార్క్స్ కార్మికుల జీవితాలను బలిచేసి పెంచుతున్న ఈ పని భారం పనిగంటల పెంపుదల స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్లప్రయోజనాలు నేరవేర్చేందుకేనన్నది జగమెరిగిన సత్యం. ఎనిమిది గంటల పనికి బదులుగా ఆరు గంటల పని దినాన్ని అమలు చేయాలని అప్పుడే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యూరోపియన్ దేశాల్లో పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. తద్విరుద్ధంగా కూటమి ప్రభుత్వ ఆలోచనలు తిరోగమనంలో సాగుతున్నాయి. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో 8గంటల పని ఒత్తిడి తగ్గకపోగా 13 గంటల పని విధానం తేవడమంటే కార్మికులను శారీరకంగా మానసికంగా అధిక ఒత్తిడికి గురిచేయడమే. ఇది కార్మిక హక్కులపై దాడి. వారి జీవన ప్రమాణాలను, కుటుంబ జీవితాన్ని నాశనం చేయడమే. కరోనా తర్వాత మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగాయి. పనిగంటలు పెరగడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రతరమౌతాయి అంటారు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు శివపాలన్. దీనికితోడు మధ్య తరగతి ప్రజలపై ఏఐ ముప్పు పెరిగిందని దీనివల్ల జాబ్ రోల్స్ మారడం వంటి సమస్యలు ఎదుర్కొంటారని' మెకన్సీ తాజా నివేదిక వెల్లడించింది. కార్మికులు తమను తాము విముక్తి చేసుకోవాలంటే ఐక్యంగా సంఘటితంగా పోరాడాలని లెనిన్ పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం సాధించిన చారిత్రక విజయం వెలుగులో కార్మికులు ఉద్యోగులు మరో పోరాటానికి సన్నద్ధం కావాలి. శ్రామికులు మహిళలు తమ హక్కుల కోసం గళమెత్తాలి. చికాగో వీరులు అందించిన స్ఫూర్తిని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ఒక్క కార్మికులపైనే కాదని యావత్ ప్రజానీకం పైనా వుందని కోరారు.

# విశ్వ హిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో భారత్ దేశ వ్యాప్తంగా సేవా సప్తాహం లో భాగంగా ఈరోజు అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రఖండ, పుల్లంపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు హుతాత్మదివస్ అనగా అయోధ్య రామ జన్మభూమి కోసం ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా భలిదానం ఐన వారి అందరిని గుర్తించుకొంటూ 86 మందితో కడప రెడ్ క్రాస్ సొసైటీ వారితో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది, ఇందులో విశ్వ హిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీ పోకల ప్రభాకర్ , జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ వేలూరు నరసింహ కుమార్, విరామ లెక్చరర్ సాధు సుబ్బరాయుడు, ములక్కాయల పెంచల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి తమ వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోతు రమేష్ నాయుడు, సాయి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మం అన్నమయ్య జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక ఉమ్మడి నరేంద్ర అధ్వర్యంలో జరిగింది. రక్తదాతలకు చొప్ప ట్రావెల్స్ అధినేత రాజారెడ్డి పండ్లు, జ్యూస్ ,అల్పాహారము అందజేశారు. ఈ కార్యక్రమంలో మామీళ్ల రమణ ,అవ్వారు జగదీష్ ,శ్రీధర్ వర్మ సహాయ సహకారాలు అందించడం జరిగింది .



# టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన రేవూరి వేణుగోపాల్



**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,రాష్ట్రప్రోగ్రామ్స్‌కోఆర్డినేటర్‌రేవూరి వేణుగోపాల్ మర్యాదపూర్వకంగాకలిశారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో టిఎన్ఎస్ఎఫ్ కమిటీలగురించి,టిఎన్ఎస్ఎఫ్‌బలోపేతంపై చర్చించడం జరిగిందని అన్నారు. రాజంపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం వచ్చిందని, అందర్నీ కలుపుకొని పోయే నాయకున్ని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగాచమర్తిజగన్మోహన్‌రాజునినియమించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశామన్నారు. భవిష్యత్తు లో టీడీపీ బలోపేతం చెయ్యడంతో పాటు యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరడం జరిగిందన్నారు.

# నీట మునిగిన పంట పొలాలు..





**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో కురిసిన భారీ వర్షానికి పలు పంటలను దెబ్బతీస్తున్నాయి. గగ్గోలు పెడుతున్నములకలచెరువుమండలంలోని పలువురురైతులు,వరి పంటకు కొంత నష్టం వాటిల్లగా, మొక్కజొన్న పూర్తిగా పాడైందని ఆయా రైతులు వాపోతున్నారు. కొన్నిచోట్ల వరి, పొలాల్లో నీరు చేరగా,మొక్కజొన్న, టమోటా పంటలో భారీగా నిలిచిపోయినట్టు చెపుతున్నారు. దీంతో తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో రైతులుఉన్నారు. ముఖ్యంగా పాత ములకల చెరువు లో పంచాయతీలోని పలు గ్రామలలో మొక్క జొన్న పంటకుచాలా వరకు నష్టం జరిగి ంది. ములకల చెరువుపెద్దచెరువు నిండడంతో పంటలను ముంచెత్తింది. సోంపల్లి పంచాయతీ బిల్లూరివారి పల్లికి చెందిన యువరైతు ఆవుల రాజశేఖర్‌కు చెందిన మొక్కజొన్న,బెండ,వంకాయ,టమోటాతో ట నీట మునిగింది. దీంతోఆయారైతులుకన్నీరు పెడు తున్నారు. ఈపరిస్థితుల్లోతమకుదిక్కెవ్వరని వాపో తున్నారు. అప్పులుచేసిపెట్టుబడులుపెట్టా మని, ఇప్పుడువర్షాల కారణంగాపంట లుపాడవ్వ డంతో ఎలా తీర్చాలనిగుండెలుబాదుకుంటున్నారు. అధికారులు తక్షణమేస్పందించిపంట నష్టాలన్ని అం చ నా వేసి ,పరిహారాన్నిచెల్లించాలనివారంతా కోరుతున్నారు.

- గగ్గోలు పెడుతున్న ములకలచెరువు మండలంలోని పలువురు రైతులు
- మొక్కజొన్న,వరి, టమోటా నష్టం వాటిల్లిందని ఆవేదన
- నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని వేడుకోలు

# చమర్తికి ఘన స్వాగతం పలికిన భాకరాపేట టిడిపి నాయకులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** టిడిపి రాజంపేట నియోజవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికిన భాకరాపేట తెలుగు తమ్ముళ్లు వారు మాట్లాడుతూ ఇంచార్జ్ హోదాలో మొదటిసారిగా సిద్ధవటం మండలానికి విచ్చేయుచున్న మా ప్రియతమ నాయకులు జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలకడం మాకెంతో సంతోషకరంగా ఉందని వారన్నారు అనంతరం సాలువాతో సన్మానించి పూలగుచుము అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇన్చార్జి, దశరధ రామానాయుడు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామ పంచాయతీ సర్పంచి ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు శాదిక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ రైతుసంత పేరు నాబార్డ్ నిధులు దుర్వినియోగం

## ముళ్ళ పొదలతో దర్శనమిస్తున్న గ్రామీణ రైతుసంత భవనం




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** గ్రామీణ రైతు సంత పేరుకే నా ప్రజాధనం దుర్వినియోగం జరిగిన ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ఆ శాఖకు సంబంధించిన అధికారులు తీరు ఇలా ఉంది. చిట్వేలి మండలంలో పాత చిట్వేలికి వెళ్లే దారిలో గత ప్రభుత్వంలో నాబార్డ్ నిధులతో గ్రామీణ రైతు సంత భవనం నిర్మించారు. అప్పటిలో హడావుడి అంతా ఇంతా కాదు జిల్లా స్థాయి చైర్మన్లు కానుండి వచ్చి మరీ ప్రారంభించారు. గ్రామీణ రైతు సంత ద్వారా చిన్నపాటి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందిలే అని అనుకున్నా రైతన్నకు ఏమీ లేకుండా పోయింది. 20 గదులుగా కేటాయించారు ఆ భవనంలో రైతు పేరు చెప్పి నిధులు స్వాహా చేశారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అధికారం చేతిలో ఉంది కదా అని చేతివాటం చూపించారని ఆ భవనాన్ని చూసిన చిన్న సన్నకారు రైతులే మాట్లాడే పరిస్థితి ఏర్పడింది. ఆ భవనం నిర్మించి ఇప్పటికీ ఐదు సంవత్సరాలు అవుతున్న సంత ఏర్పాటు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నదానికి వారు విధానాలుగా సమాధానాలు వస్తున్నాయి. నాబార్డ్ నిధులు ప్రజాధనం కాదా అని ప్రశ్నించేవారు కూడా లేకపోలేదు. ఆ భవనం పక్కనే శాఖకు సంబంధించిన కార్యాలయం కూడా ఉండడం విశేషం కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం ఆ కార్యాలయం ఎదుట ఉంది. రైతుల కు రుణాల అందించే విషయంలో మాన్యువల్ గా ఉన్న రోజుల్లోశాఖలో చేతివాటం జరిగిందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. వెలికి తీస్తే తవ్వే కొద్దికి బయటపడతాయని రైతులే అంటున్నారు. కూటమి ప్రభుత్వం లోఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి గ్రామీణ రైతు సంత ఏర్పాటు చేసి ప్రజలకు అనుకూలంగా రైతులకు బాసటగా నిలిస్తే ఎంతో మేలు జరుగుతుందని చిట్వేలి ప్రజలు ఉన్నత స్థాయిఅధికారులనుకోరుతున్నారూ గ్రామీణ రైతు సంతకు మోక్షం వస్తుందో రాదో వేచి చూద్దాం.

# మిట్స్ యూనివర్శిటీలో ఎన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్ లైన్ పరీక్షలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు విద్యార్థులకు అధ్యాపకులకు ఆదివారం నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ (యెన్.పీ.టి.ఈ.ఎల్) మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట ఆఫ్‌టెక్నాలజీమద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్షను యూనివర్సిటీలో నిర్వహించి నట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్షలో శనివారం మరియు ఆదివారం యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించారని,ఈ ఆన్లైన్ పరీక్షకు 2,875 మంది నమోదు చేసుకోగా 2,835 మంది రెండు రోజుల పాటు హాజరయినట్లు 40 మంది గైర్హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను(యెన్.పీ.టి.ఈ.ఎల్)వారు సంవత్స రానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్షలలో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్లను (యెన్.పీ.టి.ఈ.ఎల్) వారు అందజేస్తారని,ప్రతి ఏటా తమ విద్యార్థులు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.



# రంగనాయుకుల పేటలో లిల్లా విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఇటీవలే మరణించిన జయరాం బీడీ సర్వర్ సాహెబ్ కుమారుడు షేక్ అబ్దుల్ కలాం లిల్లా సందర్భముగా ఆదివారం రంగనాయకులపేట వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమానికి వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గఇన్చార్జి మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ భాష, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్దుల్ సలాం, దొంతి రెడ్డి రాజారెడ్డియాదవ సంఘం అధ్యక్షులుకొరెడ్డిసిద్ద య్య, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు ఆంజ నేయులు, రౌఫ్,ఇర్ఫాన్, వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీపీపీ విధానం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం

– వైసిపి యువ నాయకుడు గువ్వల నాగరాజ రెడ్డి విమర్శలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పీపీపీ విధానం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని వలసపల్లి సర్పంచ్,వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గువ్వల నాగరాజు రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఏపీని ఏదో ఉద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలనుఅవలంబిస్తోందన్నారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు నాణ్యమైన విద్య,నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా17మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అన్ని కళాశాలల నిర్మాణాలు దాదాపు పూర్త య్యాయని,అందులో మూడు కళాశాలలో అడ్మి షన్లు ప్రారంభమయ్యా యన్నారు. అందులో మదన పల్లి సమీపంలోని శానిటోరియం మెడికల్ కళాశాల ఒకటి అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో మెడికల్ కళాశాలలను ప్రారంభిస్తే,2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని పీపీపీకిఅప్పగించిఆశయానికితూట్లు పొడిచిందన్నారు.పైగా నిర్మాణాలు నాణ్యతగా లేవని,పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.పిపిపి విధానం తో సామాన్య ప్రజల కంటే కూటమి నాయకులకి ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఎద్దేవా చేశారు.ప్రైవేటుకి అప్పగిస్తే కోట్లాది రూపాయలు దండుకోవచ్చునని పన్నాగం పన్నుతున్నార న్నారు. అదేవిధంగావైఎస్ఆర్సిపిఅధిష్టానం పిలుపు మేరకు శుక్రవారంనిర్వహించినచలోమెడికల్ కాలేజీ కార్యక్రమంసూపర్‌సక్సెస్అయిందన్నారు. ఈ కార్యక్రమాన్నివిజయవంతంచేసినవైసీపీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలుతెలిపారు.రాష్ట్రంలోజరుగుతున్న పరిణామాలనుప్రజలుగమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వంతమవిధానాలనుమార్చుకోకపోతే ప్రజాఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికై నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన



– గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏలు నిర్విరామంగా నిరసన కార్యక్రమాలు చేపడు తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రెవిన్యూ సహాయకులు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వి.ఆర్.ఏ.ల ప్రధాన సమస్యలైన పేస్కేలు అమలు,నామినీలను వి.ఆర్.ఏ.లుగా నియమించాలని,అర్హులకు ప్రమోషన్స్, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు నేటికి పరిష్కారం కాలేదన్నారు.వీటిని పరిష్కరించాలని మన సంఘం ఎ.పి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (రి.నెం.59/86) రాష్ట్ర కమిటి వి.ఆర్.ఎ.ల సమస్యలపై క్రింది ఆందోళన బాట పట్టామన్నారు. ఇప్పటికేమండలతహసిల్దార్‌కార్యాలయావద్ద,20వతేదీ మదనపల్లె ఆర్.డి.ఓ. కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించడం జరిగిందన్నారు.సెప్టెంబర్ 22వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించేం దుకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిం దని,కావున అన్నమయ్య జిల్లా లోనివీఆర్వోలుఅధికసంఖ్యలోరాయచోటికి తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు.కూటమిప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# భారీవర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పెద్దమండ్యం మండలంలోని పలు చెరువులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.మండలంలోని పాతచెరువు,కలిచెర్ల పాపిరెడ్డి చెరువు,తిప్పిరెడ్డి చెరువులు మొరవలు పోతున్నాయి.చెక్ డ్యాములు పూర్తిస్థాయిలో నిండిపోయాయి.ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని పలు చెరువులను తహసిల్దార్ తేజస్వి,ఎస్ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చిన్నపిల్లలు,యువతీ,యువకులు ఈతకు వెళ్లరాదని వారు సూచించారు.ఈ భారీ వర్షాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చెరువులు నిండిపోవడం,వంకలు పొంగిపొర్లుతుండడంతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి మేలు జరుగుతుందన్నారు.